# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం


రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 320 | హైదరాబాద్ | మంగళవారం | 06-05-2025 | పేజీలు: 08 | వెల 4/-


## తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది..!

- పది నెలల్లో ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి
- పనులు సరిగ్గా జరగడం లేదు
- అందుకే కొత్త కాంట్రాక్టర్‌ను మార్చాం
- భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేయాలి
- మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం చేస్తారని భావిస్తున్నా
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు



2

## మిస్ వరల్డ్ 2025 పోటీలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు..

116 దేశాల నుంచి విదేశీయుల రాక

స్పెషల్ సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి



2


## ఉత్తర తెలంగాణలో భూకంపం..

తెలంగాణలో పలుచోట్ల భూప్రకంపనలు

భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు

కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో

భూమి కంపించినట్లు సమాచారం.



4




# సమరం కాదు.. సహకరించాలి

ఆర్థిక విధ్వంసం సృష్టించారు

ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు

కొత్తవి పాత వాటి మిత్తీలకే పోతున్నాయి

ప్రభుత్వ ఉద్యోగులు అర్థం చేసుకోవాలి

ఉద్యోగ సంఘాలకు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):

పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం సృష్టించింది. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వంపై ఉద్యోగుల సమరం అని వార్తలొస్తున్నాయని, ఎవరిపై యుద్ధం, ప్రజల పైనా అని ప్రశ్నించారు. ఇప్పటికే గడ్డు పరిస్థితుల్లో ఉన్నామని, ఇప్పుడు సమ్మెలు చేస్తే రాష్ట్రం దివాళా తీస్తుందని చెప్పారు. ఉద్యోగులు రాజకీయ పార్టీల చేతుల్లో పావులుగా మారొద్దని సీఎం విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సమస్య ఉన్నా చర్చించాలన్నారు. వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌లో సోమవారం జరిగిన రియల్ హీరోస్ అవార్డ్స్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడినపుడు అప్పులపై నెలకు 5 నుంచి 6 వందల కోట్లు

మిగతా 2వ పేజీలో

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది..

మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు

సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారు..

ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా ఈరోజు, రేపు ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చు



2

## రైతు మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే

ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఇందుకు బాధ్యులు

సాగు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం

కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి

సీఎంకి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద లేదు

నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలి



2


## ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదు..

నక్సల్స్ సానుభూతిపరులు హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటి?

మావోయిస్టులపై కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి రెండు నాల్కల ధోరణి

కేవలం సర్వే మాత్రమే జరిపింది

బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది.



2

## కెనడా నుంచి హిందువులను పంపించేయండి..

కెనడాలో రెచ్చిపోతున్న ఖలిస్థానీలు..

కెనడా నుంచి హిందువులను పంపించేయాలని నిరసన..

ప్రధాని మోడీ, అమిత్ షా, జైశంకర్ ఫోటోలను పంజరంలో బంధించిన ఖలిస్థానీలు..



2

# సీఎం వ్యాఖ్యలపై ఉద్యోగ సంఘాల నేతల రియాక్షన్

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఉద్యోగ సంఘాలు ఆగ్రహం

ఏర్పాటైన సబ్ కమిటీ ఏడు నెలలుగా ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని విమర్శ.

సీఎం చర్చకు రావాలని పిలిచినా మంత్రులు స్పందించకపోవడంపై ఆగ్రహం.



హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సబ్ కమిటీ ఏర్పాటైనప్పటికీ, ఏడు నెలలు గడిచినా ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘం (TNGO) అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాలకు ఎన్నో సమస్యలు ఉన్నాయి., సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని పిలిచారు.. కానీ మంత్రులు మాత్రం చర్చకు సమయం కేటాయించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం విజ్ఞప్తులకు స్పందించకపోవడం వాస్తవమే. ఆర్థిక సమస్యలు పక్కన పెట్టినప్పటికీ, విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మేము సమరం కాదు, ఉద్యమం చేస్తున్నాం. మంత్రుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్నాం. అడగొద్దు అంటే అడగం. మేమే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చాం అని ఆయన పేర్కొన్నారు.

అలాగే, TNGO ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అంటే గౌరవం. మీరు తండ్రి పాత్రలో ఉన్నారు. మీరు ఇచ్చిన గంట సమయం

మిగతా 2వ పేజీలో

# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది..

- మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు
- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది
- సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారు..
- ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా ఈరోజు, రేపు ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చు

**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):**

మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ఆర్టీసీ సమస్యలపై ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా ఈరోజు, రేపు ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చు మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని తెలిపారు. ఆర్టీసీ సమస్యలు వినడానికి నేను కానీ మా ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయని తెలిపారు.

ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,కార్మికుల సంక్షేమం ,ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యత ఇస్తుంది. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది.. సమస్యలు తొలుగుతున్నాయి. సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నానని వెల్లడించారు. ఆర్టీసీకి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాం.. ఒక్కటైన ఇబ్బంది పెట్టమా.. ఆర్టీసీ సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారు.. గత 10 సంవత్సరాలుగా ఆర్టీసీని నిర్వీర్యం చేశారు.. ఒక్క బస్సు కొనుగోలు చేయలేదు, ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు వాడుకున్నారు.. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించింది.

2017 పే స్కేల్ 21% శాతం ఇచ్చింది. సంవత్సరానికి 412 కోట్లు భారం పడుతుంది. పిఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న 1039 కోట్లు చెల్లించాం.. నెలవారీ PF కంట్రిబ్యూషన్ జనవరి2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లించబడుతుంది.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు 345 కోట్లు రూపాయలు చెల్లించాం.. నెలవారీ సీసీఎస్ కంట్రిబ్యూషన్ జనవరి2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లించబడుతుంది.. 1500 మంది కారుణ్య నియామకాలు చేపట్టినం.. ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను రిక్రూట్ మెంట్ చేయడానికి అనుమతి ఇచ్చింది.. కొత్త బస్సులు కొనుగోలు చేశాం, తార్నాక ఆసుపత్రి ని సూపర్ స్పెషాలిటీ గా మార్చామని తెలిపారు.

# ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదు..

- నక్సల్స్ సానుభూతిపరులు హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటి?
- మావోయిస్టులపై కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి రెండు నాల్కల ధోరణి
- రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదు
- కేవలం సర్వే మాత్రమే జరిపింది
- బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది.

**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):**

గోదావరి ఖనిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివిధ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా నక్సల్స్, కాంగ్రెస్ పార్టీ వైఖరి, కులగణన తదితర అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. నక్సల్స్ సానుభూతిపరులు హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటి? అంటూ ప్రశ్నించారు. వారు దశాబ్దాలుగా నక్సల్స్ పక్షాన నిలబడి, అమాయకుల చావులకు కారణమైన విధానాలకు మద్దతు ఇస్తున్నారు. ఆ చావులకు మీరు ఏమి సమాధానం చెబుతారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే, మావోయిస్టులపై కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న దుర్బుద్ధి వైఖరి రెండు నాలుకల ధోరణికి నిదర్శనం. ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని చెప్పుకుంటూ, మరోవైపు తుపాకీతో అమాయకులను చంపుతున్న వారిని సమర్థించడం సరికాదని స్పష్టం చేశారు. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటి? దశాబ్దాలుగా జరిగిన హత్యలు మర్చిపోయారా? మావోయిస్టులు తుపాకీ వదిలి లొంగిపోవాలి. ప్రజల మధ్య కలవాలని బండి సంజయ్ అన్నారు. అలాగే పౌర హక్కుల సంఘాలనూ ఉద్దేశించి, మీరు నిజంగా ప్రజల పక్షాన ఉంటే, నక్సల్స్ కు



నచ్చజెప్పండి.. మార్గం తప్పకుండా సూచించండి అని వ్యాఖ్యానించారు.

కులగణన అంశంపై మాట్లాడిన కేంద్ర మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదు.. కేవలం సర్వే మాత్రమే. బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది అని ధ్వజమెత్తారు. ప్రతి ఇంటికి వెళ్లి కచ్చితంగా నిర్వహించేది కులగణనే. రాష్ట్రం చేసినది అసంపూర్ణం. కానీ, మోదీ ప్రభుత్వం జాతీయ స్థాయిలో జనగణన ప్రక్రియలో భాగంగా కులగణన చేస్తుంది. ఇది బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేలా ఉంటుంది అని తెలిపారు.

# కెనడా నుంచి హిందువులను పంపించేయండి..

- కెనడాలో రెచ్చిపోతున్న ఖలిస్థానీలు..
- కెనడా నుంచి హిందువులను పంపించేయాలని నిరసన..
- ప్రధాని మోడీ, అమిత్ షా,
- జైశంకర్ ఫోటోలను పంజరంలో బంధించిన ఖలిస్థానీలు..

**కెనడా మే 05(ప్రజాక్షేత్రం):** కెనడా దేశంలో ఖలిస్థానీలు రెచ్చిపోతున్నారు. తాజాగా ఆ దేశం నుంచి 8 లక్షల మంది హిందువులను వెనక్కి పంపించాలంటూ వేర్పాటు వాదులు టొరొంటోలోని మాల్టన్ గురుద్వారాలో ఓ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాళ్లు భారత ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా, విదేశాంగ మంత్రి జై శంకర్ బొమ్మలను అభ్యంతరకర రీతిలో ఓ పంజరంలో పెట్టారు.

అయితే, ఇటీవల ఖలిస్థానీ మద్దతుదారులు ఓ మందిరంలో విధ్వంసం సృష్టించారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం జరిగింది. కెనడాలోని హిందూ సమాజానికి చెందిన ఓ నాయకుడు షవన్ బిండా ఈ వీడియోను ఎక్స్ (ట్విట్టర్) లో పోస్టు చేశారు. ఇది భారత ప్రభుత్వంపై చేస్తున్న ఆందోళన కాదు.. ఖలిస్థానీ గ్రూపునకు ఉన్న హిందూ వ్యతిరేకత అని పేర్కొన్నారు. కెనడాలో జరిగిన అతి భయంకరమైన దాడికి ఈ గ్రూపే కారణమని రాసుకొచ్చారు. కనిష్కా బాంబింగ్ ఘటనను గుర్తు చేస్తూ అతడు ఈ వ్యాఖ్యలు చేశారు.

కాగా, కెనడాకు చెందిన విలేకరి డానియల్ బోర్డమన్ కూడా హిందూ వ్యతిరేకతను రెచ్చగొడుతూ ఖలిస్థానీలు నిర్వహించిన కార్యక్రమం వీడియోను నెట్టింట షేర్ చేశారు. అంతేకాదు ఖలిస్థానీలపై చర్యలు తీసుకోవడంలో కొత్త ప్రధాని మార్క్ కార్నీకి.. మాజీ ప్రధాని ట్రూడోకు ఏమైనా తేడా ఉందా అని క్వశ్చన్ చేశారు. ఖలిస్థానీలు భారత్ కు చెందిన కేంద్ర మంత్రులను బెదిరించడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల రైల్వేశాఖ సహాయమంత్రి రవనీత్ సింగ్ బిట్టూను హత్య చేయడానికి కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ విషయాన్ని స్వయంగా అతడే వెల్లడించారు. సోషల్ మీడియాలో లీకైన కొన్ని స్క్రీన్ షాట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపాడు. కేంద్ర మంత్రి అమిత్‌షాపై కూడా ఖలిస్థానీ సంస్థ వారిస్ పంజాబ్‌దే నాయకులు కక్ష పెంచుకొన్నట్లు చెప్పుకొచ్చాడు.

# మిస్ వరల్డ్ 2025 పోటీలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు..

- తెలంగాణ రుచి చూపించాలి
- 116 దేశాల నుంచి విదేశీయుల రాక
- స్పెషల్ సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి
- అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరం
- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):**

మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ఆదేశించారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులందరూ సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు.

**సీఎం ఉన్నతస్థాయి సమీక్ష**

మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**షెడ్యూల్‌కు అనుగుణంగా ఏర్పాట్లు**

మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూల్‌కు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్ తో పాటు రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో, అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని రేవంత్ ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

**భద్రత కట్టుదిట్టం**

ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈదురుగాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్‌లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.

# సీఎం వ్యాఖ్యలపై ఉద్యోగ సంఘాల నేతల రియాక్షన్

మొదటిపేజీ తరువాయి

మాకు విలువైనది. కానీ, మిగిలిన మంత్రులు మాత్రం మాట్లాడటం లేదు. ప్రజలపై యుద్ధం చేయాలని మేము కోరడం లేదు. సబ్ కమిటీ అనే మీ ఏర్పాటు చేసిన బృందం అసలు మాట్లాడటానికి ముందుకు రావడంలేదు. సీఎం చెప్పినట్లే, కొంతమంది సంఘాల నేతలు ప్రభుత్వంతో కుమ్మక్కు అయ్యారు. వాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో చూడండి. ప్రభుత్వానికి డబ్బులేవన్న విషయాన్ని మేము అర్థం చేసుకోగలం. కానీ, మాతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయండి. కోట్ల రూపాయలు అడగడం లేదని ఆయన అన్నారు. మొత్తంగా ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై తమ అంచనాలను స్పష్టంగా తెలియజేస్తూ సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# రైతు మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే

- ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఇందుకు బాధ్యులు
- సాగు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం
- కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి
- సీఎంకి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద లేదు
- రాష్ట్రవ్యాప్తంగా మామిడి రైతులు నష్టపోయారు
- నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలి



**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):** సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను మాజీ మంత్రి హరీష్ రావు ఓదార్చారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదు. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల్లో రైతు మరణాల వివరాలు. ఏప్రిల్ 15: జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి

**ఏప్రిల్ 21:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం.

**ఏప్రిల్ 22:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో ప్రాణాలు కోల్పోయిన బిర్రు వెంకన్న.

**ఏప్రిల్ 26:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ కుప్పకూలి ప్రాణాలు వదిలిన చింతకింది హనుమయ్య ఇలా ధాన్యపు రాశులే సాక్షంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చింది. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యం. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటు. అందాల పోటీలపై పోటీ పడి సమీక్షలు నిర్వహిస్తున్న సీఎం, కాంగ్రెస్ నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా?. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. రేవంత్ రెడ్డి దేవుల మీద ఒట్టు పెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారు గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారు. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రహసనంగా మారింది. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయి. 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 5664 కోట్లు. చెల్లించింది రూ. 3163 కోట్లు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నది. వివిధ కారణాలు చెప్పి 5కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నది. సరైన కరెంటు ఇవ్వక నీళ్లు ఇవ్వక పంటలు ఎండ కొట్టింది ప్రభుత్వం. రైతులను అన్ని రకాలుగా తిప్పలు పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు నీళ్లు ఇవ్వలేదు పండిన పంటను కూడా కొనడం లేదు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు ప్రభుత్వం రుణమాఫీ కాని వారి వివరాలు కూడా ఫేక్సీలు ఏర్పాటు చేయాలి. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గం. మరి కొన్ని చోట్ల దొంగల బెడద రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నది. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపాల కాస్తున్న పరిస్థితి. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నది. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతురన్నది. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద లేదు రేవంత్ రెడ్డికి. జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా మామిడి రైతులు తెలుగు నష్టపోయారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింది. సిసిఐ అధికారులు కలిసి పత్తి రైతులను మంచి 3500 కోట్ల కుంభకోణం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదు.

# సమరం కాదు.. సహకరించాలి!

మొదటిపేజీ తరువాయి

మాత్రమే కట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎడాపెడా చేసిన అప్పులతో ప్రస్తుతం నెలకు అసలు వడ్డీలు చెల్లించడానికే నెలకు 7వేల కోట్ల రూపాయలు కట్టాల్సి వస్తోందన్నారు.

**బీఆర్ఎస్ పాపం వల్లే..**

ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వడంతోపాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే నెలకు 22వేల 500 కోట్ల రూపాయలు కచ్చితంగా కావాలన్నారు. అయితే, వస్తున్న ఆదాయం 18వేల నుంచి 18వేల 500 కోట్లు దాటడం లేదని వివరించారు. అయినా, ప్రభుత్వ ఉద్యోగులకు ఫస్ట్ తారీఖున జీతాలు చెల్లిస్తున్నట్టు చెప్పారు. సంక్షేమ పథకాలైన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యంపై 500 రూపాయల బోనస్ కొనసాగిస్తున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 7వేల 625కోట్ల రూపాయల రైతుబంధు బకాయిలు పెట్టి పోతే తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించిందని గుర్తుచేశారు. రైతులకు 20వేల కోట్ల రూపాయలకు పైగా రుణమాఫీ చేశామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల విలువ చేసే భూములను అమ్మిందని, తమ ప్రభుత్వం వచ్చాక ఒక్క గుంట భూమిని కూడా విక్రయించలేదన్నారు.

**నిజాలు తెలుసుకోండి**


జీతభత్యాలు, అప్పులు చెల్లించిన తరువాత చేతిలో మిగులుతున్నవి కేవలం 6వేల కోట్ల రూపాయలే అని సీఎం తెలిపారు. దీంట్లోనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వాస్తవ పరిస్థితిని ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు గుర్తించాలని కోరారు. తనను కోసినా నెలకు 18వేల 500 కోట్లకు మించి ఆదాయం లేదని, ఎట్లా పంచాలో మీరే చెప్పండి, ఏ పథకాన్ని ఆపమంటారో మీరే సూచించండి అని వ్యాఖ్యానించారు. కావాలంటే బహిరంగ సభ పెడతా, మీరే ప్రజలకు చెప్పండని ఉద్యోగ సంఘాల నాయకులను ఉద్దేశించి అన్నారు. ముందు నిజాలు తెలుసుకోండి, అలా కాకుండా వీధికెక్కి రచ్చ చేస్తే వచ్చే పెట్టుబడులు కూడా ఆగిపోతాయని చెప్పారు. నెలకు వెయ్యి కోట్లు నీటిపారుదల ప్రాజెక్టుల మీద ఖర్చు పెడితే 20లక్షల ఎకరాలను సాగులోకి తీసుకు రావచ్చన్నారు. అయితే, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులతో ఆ పరిస్థితి లేకుండా పోయిందని, ఇదంతా తెలిసి కూడా పెద్దమనిషి ఫాంహౌస్ నుంచి మూడు నెలలకొకసారి బయటకు వచ్చి పట్టరాని సంతోషంతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. అందుకే రాజకీయ పార్టీల నేతల చేతుల్లో పావులుగా మారకండి అంటూ ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులను కోరుతున్నన్నారు.

**తెలంగాణ పోలీస్ భేష్**

శాంతిభద్రతలను పరిరక్షించడంలో తెలంగాణ పోలీసులు దేశం మొత్తం మీద నెంబర్ వన్ స్థానంలో నిలబడటం గర్వించదగ్గ విషయమన్నారు. శాంతిభద్రతలు సుస్థిరంగా ఉన్నాయి కాబట్టే తాము అధికారంలో వచ్చిన 16నెలల్లో 2లక్షల 28వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించగలిగినట్టు చెప్పారు. రోజుకు 18గంటలు ఎవరైనా పని చేస్తున్నారంటే అది పోలీసులే అని చెప్పారు. ఈ క్రమంలో కుటుంబాలకు కూడా సమయం కేటాయించలేకపోతున్నారన్నారు. పిల్లల చదువులపై దృష్టిని పెట్టలేక పోతున్నట్టు చెప్పారు. అందుకే మంచిరేవులలో అత్యంత విలువైన 50 ఎకరాల భూమిని కేటాయించి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించినట్టు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది..!

- పది నెలల్లో ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి
- పనులు సరిగ్గా జరగడం లేదు
- అందుకే కొత్త కాంట్రాక్టర్‌ను మార్చాం
- భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేయాలి
- మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం చేస్తారని భావిస్తున్నా
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనులు సరిగ్గా జరగడం లేదని, ఈ సమస్యకు తాము పరిష్కారం కనుగొన్నామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పనుల్లో వేగం పెంచేలా కొత్త కాంట్రాక్టర్‌ను మార్చామని స్పష్టం చేశారు. పది నెలల్లో ఉప్పల్ ఫ్లై ఓవర్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసేందుకు నితిన్ గడ్కరీ సోమవారం తెలంగాణకు వచ్చారు. అంబర్ పేట్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించారు. అంతకుముందు ఆ ఫ్లైఓవర్ పై ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో మాట్లాడారు. అందరికీ నమస్కారం, బాగున్నారా అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు భూసేకరణ పనులు పూర్తవ్వక అడ్డంకిగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఫోకస్ చేయాలని సూచించారు. మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ భూసేకరణ త్వరగా పూర్తి చేస్తారని భావిస్తున్నట్లుగా చెప్పారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని గడ్కరీ తెలిపారు. హైదరాబాద్, విజయవాడ 4 లేన్ రోడ్డును 6 లేన్ రోడ్డుగా మార్చుతామని, నాగ్ పూర్‌లో డబుల్ డెక్కర్ ఎయిర్ బస్ అందుబాటులోకి తెచ్చామని, ఎయిర్ హోస్టెస్ లాగా బస్ హోస్టెస్ ఉంటారని ఆయన వివరించారు. హైదరాబాద్ రింగ్ రోడ్డుపై ఈ ఎయిర్ బస్సులను వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి గడ్కరీ సూచించారు.

**ఇతర నేతల ప్రసంగాలు**


కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, అంబర్‌పేట ఫ్లై ఓవర్ ప్రారంభించుకున్నప్పటికీ సర్వీస్ రోడ్డు అసంపూర్తిగా ఉందన్నారు. ఆరు చోట్ల భూసేకరణ పూర్తికాకపోవడంతో సర్వీస్ రోడ్డు పూర్తి కాలేదని వివరించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ వీటికి సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాలకు జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తూ తెలంగాణ అభివృద్ధికి నితిన్ గడ్కరీ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. విజయవాడ హైవేలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర దిశగా 90 శాతం భూసేకరణ పూర్తి చేశామని, దక్షిణ దిశగా కూడా కేంద్రమే టేకాఫ్ చేయాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గత రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసి పని చేయలేదని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తాము కేంద్రంతో కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు.

## తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ ప్రజలు మీ దేశాలకు వెళ్ళండి...

**నర్సంపేట ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు....**

**నర్సంపేట,మే 05(ప్రజాక్షేత్రం):** నర్సంపేట పట్టణం లో భారతీయ జనతా పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ... నర్సంపేట డిప్యూటీ తహసిల్దార్ రేణుక కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అన్నారు ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ,పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందింది. ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము. ఈవిధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది. ఇది స్థానిక ప్రజల భద్రతకు, సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించగలదు.


అందువల్ల మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి విన్నపించుకోవడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య మల్యాల సాంబమూర్తి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్,బీజేవైఎం కార్యదర్శి చిలివేరు అన్వేష్, చొప్పరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## సబితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**రాజేంద్రనగర్,మే 05 (ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నార్సింగి మున్సిపాలిటీ వట్టి నాగులపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యుడు బి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి సబితమ్మకు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సోలార్ ప్లాంట్లతో విద్యుత్ భారాన్ని తగ్గించుకోవచ్చు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి మే 05(ప్రజాక్షేత్రం):** విద్యుత్ భారాన్ని తగ్గించుకొని ఆర్థిక లాభాన్ని పొందేందుకు గ్రామాల్లో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో రెడ్కో, విద్యుత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో జిల్లాలో సోలార్ విద్యుత్ ప్లాంట్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ విద్యుత్ వాడకాన్ని తగ్గించుకొని దీర్ఘకాలికంగా ఆదాయం సముపార్జించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తుందని ఈ విషయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రెడ్కో యం.డి. మనోహర్ రెడ్డి ని ఆదేశించారు. సోలార్ విద్యుత్ ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పి.యం. సూర్య ఘర్, పి.యం. కుసుమ్ పథకాలను అమలు చేస్తుంది. 5000 గృహాల కంటే ఎక్కువ ఉన్న రెవెన్యూ గ్రామాల్లో మోడల్ సోలార్ విలేజెస్ పోటీలను నిర్వహిస్తుందని, ఏ గ్రామంలో అయితే ఎక్కువ గృహాలు సోలార్ ప్యానెల్ పెట్టుకొని విద్యుత్ ఆదా చేస్తాయో అట్టి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సౌర విద్యుత్ ఉపకరణాలకు రూ. ఒక కోటి అందించడం జరుగుతుంది. అదే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో వ్యవసాయ పొలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ శాఖకు అమ్ముకోవడం వల్ల ఒక యూనిట్ కు 3.13 పైసలు సంపాదించుకోవచ్చు. పి.యం. సూర్య ఘర్ పథకంలో గృహ సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇస్తుంది. కుసుమ్ పథకం కింద అయితే బ్యాంక్ ద్వారా 75 శాతం రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఇందులో 4 శాతం బ్యాంక్ వడ్డీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. జిల్లాలో సౌర విద్యుత్ ప్యానెల్ విస్తరణకు పంచాయతీ సెక్రెటరీ లు, ఎంపీడీఓ లతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు మీసేవ కేంద్రంలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో మీసేవ కేంద్ర నిర్వాహకులకు శిక్షణ ఇప్పించాలని రెడ్కో డి.యం. ని ఆదేశించారు. అదనకు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రెడ్కో డి.యం. మనోహర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖర్, డి.ఎల్.పి. ఒ రఘునాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్లు దక్కేదెన్నడు?

- లక్ష్యంగా పెట్టుకున్న ఇండ్లు 5.72 లక్షలు...
- పదేండ్లలో నిర్మించి, ఇచ్చినవి 27,100
- వేల కోట్ల రూపాయల ప్రజాధనం నేల పాలు
- ఎర్రవల్లి మోడల్ పేరుతో ప్రజానీకానికి ఎర
- కొల్లూరు ఇండ్లలో తిరుగుతున్న పందికొక్కులు
- కాంగ్రెస్‌కూ గుదిబండగా 'డబుల్' వ్యవహారం

**హైదరాబాద్, మే 05(ప్రజాక్షేత్రం):**

ఇంటికి అల్లుడు వస్తే ఏడ పండుకోవాలి? చుట్టపోడు వస్తే కాళ్లు సాపుకోవడానికి కూడా రూమ్ లేకపోతే ఎట్ల? ఇలాంటి మాటలు చెప్పి ప్రతి పేదవాడికి ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేచంద్రశేఖర్‌రావు చాలా ముచ్చట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇంటిలో కాళ్లు సాపుకుని పంటే ఈ గోడకు తలకాయ, ఆ గోడకు కాళ్లు తగులుతాయంటూ గత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇంతచేసీ.. తాను కట్టి ఇస్తానని చెప్పిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో ఘోరంగా విఫలమయ్యారు. ఒక విధంగా పేద ప్రజలను నిండా మోసం చేశారు. మాటలు కోటలు దాటాయి కాని పనులు గడప దాటలేదనడానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం.

**గొప్పగా ప్రకటించి..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మిస్తున్నామని, అదిగో ఇస్తున్నామని, ఇదిగో ఇచ్చామని ఎమ్మెల్యేలు, ఎంపీలు గొప్పలు చెప్పుకొన్నారు. ఈ పథకాన్ని 2015 అక్టోబర్ నెలలో ప్రకటించారు. రూ.10 లక్షల విలువ చేసే ఇంటిని పూర్తి ఉచితంగా ఇస్తున్నామని ప్రచారం చేసుకోవడంతో ప్రజలు ఎగబడి దరఖాస్తులు అందచేశారు. హైదరాబాద్ నగరంలో సంపన్నులే అపార్ట్‌మెంట్లలో ఉండాలా? పేదలు ఉండకూడదా? అంటూ కేసీఆర్ అప్పట్లో ప్రశ్నల వర్షమే కురిపించారు. నెక్లెస్ రోడ్డు చుట్టు పక్కల ఆకాశ హర్మ్యాలను నిర్మిస్తామని మీడియా సమావేశాల్లో ప్రకటించారు. మహా నగరంలో మురికివాడలు ఉండకూడదనేది తమ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5.72 లక్షల ఇండ్లను నిర్మిస్తే.. ఇందులో హైదరాబాద్‌లోనే 2 లక్షల ఇండ్లు ఉన్నాయని చెప్పారు. పేదల ఆత్మగౌరవ ఇండ్లు అంటూ డప్పు కొట్టుకొన్నారు. మొత్తం 5.72 లక్షల మందికి ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన కేసీఆర్ తన పదేళ్ల హయాంలో 27,100 మందికి మాత్రమే ఇచ్చేసి చేతులు దులుపుకొన్నారు. కొల్లూరులో పూర్తయిన పదివేల ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసి ఎందుకు అక్కరకు రాకుండా వృథా చేశారన్న విమర్శలు మూటగట్టుకున్నారు.

**ఎర్రవల్లిని చూపించి..**

కేసీఆర్ తాను దత్తత తీసుకున్న ఎర్రవల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ పైలట్ ప్రాజెక్టుకు 2016 మార్చి నెలలో అంకురార్పణ చేశారు. 560 చదరపు అడుగుల్లో రెండు బెడ్‌రూమ్‌లు, ఒక కిచెన్, ఒక హాలు, రెండు బాత్రూమ్‌లు ఉంటాయని చెప్పారు. అర్భాటంగా గృహ ప్రవేశాలు కూడా చేయించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించే ఇళ్లకు ఇదే మోడల్ అని ప్రకటించారు. ఎర్రవల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఫొటోలను మీడియాలో చూసి తమకూ వస్తాయని ప్రజలు ఆశపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో గ్రౌండ్ ప్లస్ మూడు అంతస్తులు, గ్రేటర్ హైదరాబాద్‌లో తొమ్మిది అంతస్తుల్లో నిర్మాణం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ లోనే ఏడు లక్షల మంది దరఖాస్తు సమర్పించారు. ఇక జిల్లాల్లో కూడా ఇంతకు మించి దరఖాస్తులు రాగా.. విచారణ పేరుతో కాలయాపన చేసి మొదటి టర్మ్ పాలన పూర్తి చేశారు. మరోసారి అధికారం ఇస్తే తమకు ఇళ్లు వస్తాయనే గంపెడాశతో పేదలు ఓట్లు వేసినా వారి కలను బీఆర్ఎస్ అధినేత నిజం చేయలేదు.

**అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొందరికే ఇండ్లు**

సెప్టెంబర్ 2, 2023లో మొదటి విడత కింద 9 ప్రాంతాల్లో 11,900, సెప్టెంబర్ 21, 2023లో రెండో విడత కింద 9 ప్రాంతాల్లో 13,300, అక్టోబర్ 2, 2023లో 19,000 మంది లబ్ధిదారులకు లాటరీ విధానంలో స్థానిక ఎమ్మెల్యేలు ఇళ్లను అందచేశారు. మొత్తం మూడు విడతల్లో 27,100 మందికి మాత్రమే ఇండ్లు అందాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రెండు నెలల ముందు ఈ ఇండ్లను కొందరికే అందచేయడం, మిగతా వారికి మొండి చేయి చూపడం లక్షల సంఖ్యలో ఉన్న పేద ప్రజలకు ఆగ్రహాన్ని తెప్పించింది. పెద్ద ఎత్తున కట్టించామని చెబుతున్న నాయకులు, వాటిని ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటనీ నిలదీశారు. అయినప్పటికీ పూర్తి చేసిన ఇండ్లను కూడా లబ్ధిదారులకు ఇచ్చేందుకు ముందుకు రాలేదు. మౌలిక సదుపాయాల



కల్పన పూర్తి కాకపోవడం, లబ్ధిదారుల జాబితా చాంతాడంత ఉండటం, కొన్ని ఇండ్లే ఉండటంతో వెనకంజ వేశారనేది అర్థమవుతోంది.

**లక్ష్యం 5,72 లక్షల ఇండ్లు...**
**టెండర్లు పిలిచినవి 2.30 లక్షలు**

బీఆర్ఎస్ ఏలుబడిలో 2014 నుంచి 2023 వరకు 2,30,727 ఇళ్లకు టెండర్లు ఆహ్వానించి, కాంట్రాక్టర్లను ఖరారు చేశారు. పూర్తి చేసిన ఇళ్లు 1,50,000 వరకు ఉండగా మొండి గోడలతో మిగిలిన ఇండ్లు 80,000 వరకు ఉన్నాయని అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తున్నది. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిన ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా వదిలేశారు. నీటి సరఫరా ఉంటే కరెంటు ఉండదు, కరెంటు ఉంటే డ్రైనేజీ ఉండదు! ఈ రెండు ఉంటే మొండి గోడలు దర్శనమిస్తాయి. ఇలా సవాలక్ష కారణాలతో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను చూస్తే ఎవరికైనా గుండె తరుక్కు పోతుంది. తన పాదయాత్రలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలకు వెళ్లగా ముట్టుకుంటే పడిపోయేలా ఉన్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అప్పట్లో విమర్శలు చేశారు. ఈ పథకం కింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్నింటిని పూర్తి చేశారు? ఎందరికి ఇచ్చారని కేంద్ర ప్రభుత్వం అడిగితే కేసీఆర్ ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.

**సిద్ధంగా ఉన్న ఇండ్లు 46,885**

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఈ పథకం కింద నిర్మాణం చేసిన ఇళ్లపై జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకున్నది. ప్రస్తుతం లబ్ధిదారులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న వాటిపై వివరాలు సేకరించారు. గ్రామీణ ప్రాంతంలో 18,672, మండల కేంద్రంతోపాటు.. జిల్లా కేంద్రాల్లో 10,756, గ్రేటర్ హైదరాబాద్‌లో 17,427 ఇండ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఇందులో ఇండిపెండెంట్ ఇండ్లు 11,860, రెండు లేదా మూడు అంతస్తుల్లో నిర్మాణం చేసినవి 34,995 ఉన్నాయి. అసంపూర్తిగా ఉన్న 11,860 ఇండిపెండెంట్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడానికి రూ.460 కోట్లు, గ్రౌండ్ ప్లస్ ఆ పైన ఉన్న 34,995 ఇండ్లను పూర్తి చేసేందుకు రూ.1,372 కోట్లు సమకూర్చాలని తేల్చారు. పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేసేందుకు మొత్తం రూ.1,833 కోట్ల నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు రూపొందించారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరులో పదివేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి మూడేళ్లు అవుతున్నది. గ్రౌండ్ ప్లస్ ఐదారు అంతస్తుల్లో వీటిని నిర్మాణం చేసి లబ్ధిదారులకు ఇవ్వకుండా వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎలుకలు, పందికొక్కులు, పక్షులు సంచరిస్తున్నాయి. ఒక వేళ కేటాయించినా ప్రజలు నివాసం ఉండటానికి అనువుగా లేవని స్థానిక ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

## భార్య అక్రమ సంబంధంమే కారణమా...

**పది పేజీల సూసైడ్ నోట్ లభ్యం.**

**కొండాపూర్,మే 05 (ప్రజాక్షేత్రం):** భార్య ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుందనే కోపంలో తండ్రి తన ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో సాయి నగర్ కాలనీలో చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో ఇద్దరు పిల్లలను బండరాయితో కొట్టి చంపి తాను ఉరి వేసుకుని తండ్రి సుభాష్ ఆత్మహత్య చేసుకున్నాడు.కొండాపూర్ సీఐ వెంకటేష్,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం భార్య మంజుల(35) కి వేరొకరితో వివాహేతర సంబంధం ఉండటం వల్ల,తన పిల్లలు తనకు పుట్టలేదేమో అనే అనుమానంతో పిల్లలను చంపి తాను ఉరి వేసుకుని మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.





## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- రైతులకు అవగాహన సదస్సు.
- పాల్గొన్న వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డా.. శర్మ

**శంకర్ పల్లి మే 05(ప్రజాక్షేత్రం):** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన సదస్సు అనే కార్యక్రమం తో రైతులకు అవగాహన కల్పించడం కోసం వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో లక్ష్మరెడ్డి గూడ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాబోయే వాన కాలంలో పంటలను కాపాడుకోవడం గురించి వాన కాలంలో వచ్చే సమస్యల నుంచి పంటలను ఎలా కాపాడుకోవాలో వివరించడం జరిగింది. అందులో ప్రధానంగా రసాయన ఎరువుల వాడకం తగ్గించి భూసారాన్ని పెంచుకునే విధంగా పచ్చిరొట్టె ఎరువుల వాడకం వాటి ఉపయోగాలు, కూరగాయలలో తెగుళ్ళకు సంబంధించి ట్రైకోడెర్మా విరిడే బయో ఫంగి సైడ్ ఉపయోగాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మరెడ్డి గూడ రైతులు, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు డా.. శర్మ , డా.లక్ష్మి, వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు, ఇంచార్జి వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఇంచార్జి ఏ ఈ ఓ మనీషా మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**సిద్దిపేట,మే 05(ప్రజాక్షేత్రం):**

తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. సిద్ధిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలంలో అకాల వర్షానికి నష్టపోయిన మామిడి తోటలను పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు... అనంతరం మాట్లాడారు. సి ద్దిపేట నియోజకవర్గంలో 1,800 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగింది.. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖ, రెవెన్యూ శాఖ, అధికారులు ఎన్యూమరేషన్ చేసి తక్షణమే సహాయం అందించాలన్నారు. రైతులు ఇప్పటికే పంట నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నానని.. ముఖ్యంగా పండ్ల తోటలు, మామిడి తోట రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. తీవ్రమైన గాలితో కూడిన వర్షం రావడం వల్ల మామిడి పంట 1,800 ఎకరాల్లో నష్టపోయిందన్నారు.



## మాజీ ఉప సర్పంచ్ లచ్చు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేత

**చౌటుప్పల్,మే 05(ప్రజాక్షేత్రం):**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఈరోజు వారి నివాసం లో ఏనుగంటి తండా మాజీ ఉప సర్పంచ్ లచ్చు నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరంటోతు నీలు నాయక్ లు కలిసి ఏనగంటి తండ లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే గారికి పూల బొకే ఇస్తూ, శాల్వాతో సన్మానించి వినతి పత్రం అందజేశారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి తక్షణమే శాంక్షన్ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏనగంటి తండ గ్రామ పెద్దలు,గ్రామ ప్రజల తరుపున ధన్యవాదములు తెలపడం జరిగింది.



# తెలంగాణలో భూకంపం

- వణికిపోయిన 4 జిల్లాల ప్రజలు
- స్వల్పంగా కంపించిన భూమి
- రిక్టర్ స్కేల్‌పై 3.9గా నమోదు

**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):**

కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో స్వల్పంగా భూమి కంపించింది. ముఖ్యంగా కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, గంగాధర, చొప్పదండి, రామడుగు, కమ్మర్‌పల్లి, మోర్తాడ్ తదితర ప్రాంతాల్లో రెండు సెకన్లపాటు భూకంపం వచ్చింది. రెండుసార్లు భూ ప్రకంపనలు రావడంతో భయపడిన ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్‌పై 3.9గా తీవ్రత నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. సరిగ్గా సోమవారం సాయంత్రం 6.50 నిమిషాల 28 సెకన్ల నుంచి 30 సెకన్లపాటు భూమి కంపించింది. జగిత్యాల జిల్లాలో 10 సెకన్ల పాటు భూమి కంపించగా, ఒక్కసారిగా భవనాలు ఊగిపోయాయి. దీంతో ప్రజలు వణికిపోయారు. అసలేం జరుగుతుందో తెలియక చిన్నా, పెద్ద భయంతో ఇళ్లలో నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు ఎక్కువగా సంభవించాయి. నిర్మల్ జిల్లాలోని కడెం, జన్నారం, ఖానాపూర్, లక్ష్మణ్‌చాందా మండలాల్లో 2 నుంచి 5 సెకన్ల పాటు భూమి కంపించగా, తీవ్రత 3.8గా నమోదైంది. దీంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

**రాజధానిలో భారీ వర్షం**

మరోవైపు, హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. సోమవారం రాత్రి 7.30 గంటల నుంచి మాదాపూర్, కొండాపూర్, మణికొండ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్టతో పాటు పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉప్పల్, చిలుకానగర్, కంటోన్మెంట్, బోడుప్పల్, మేడిపల్లి ప్రాంతాల్లోనూ భారీగానే వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లపై నీరు చేరింది. దీంతో ఆఫీసులు, ఇంటి నుంచి బయటికొచ్చిన వాహనదారులు తిరిగివెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, గాలి వానలు సంభవించే అవకాశముందని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది.

# సీఎం నాకు మంచి మిత్రుడు

- ఆయనతో నాకు విభేదాలు లేవు
- సీఎం కాబట్టే రేవంత్‌ను ప్రశ్నిస్తున్నాం
- ఉప్పల్ ఫ్లైఓవర్ గుత్తేదారు కాంగ్రెస్‌కు చెందిన సుబ్బిరామిరెడ్డి
- ఆయన దివాళా తీసి పూర్తి చేయకుండా పారిపోయారు
- ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):**

రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడని, ఆయనకు, తనకు ఎలాంటి విభేదాలు లేవని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము రేవంత్‌ను ప్రశ్నించేది ఆయన ముఖ్యమంత్రి కాబట్టేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు తప్ప ఎక్కడా పాలక మండళ్లు లేవని, అవి లేకపోవడంతో పాలన అస్తవ్యస్థంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శులే సొంతంగా ఖర్చు పెట్టుకుంటున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణను రోల్ మోడల్‌గా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఎందుకున్నట్లని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీలో కూడా డబ్బులు లేవని కాగితాలు ఇచ్చి లోన్లు తెచ్చుకోవాలని గుత్తేదారులకు ప్రభుత్వం చెప్పడం దేనికి సంకేతమని ఈటల నిలదీశారు. గుత్తేదారులు కూడా ధర్నాలు చేయడమంటే దానికి మించిన సిగ్గుమాలిన చర్య మరొకటి ఉంటుందా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. సీఎంకు రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు ఉందా అని నిలదీశారు. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాకపోతే ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. అకాల వర్షాలతో వరి ధాన్యం తడిసి ముద్దైందని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరముందని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు నితిన్ గడ్కరీని నిధులు కోరుతామన్నారు. పదేళ్ల వరకు కాంగ్రెస్ అధికారంలోకి రాదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని ఈటల వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి రూపంలో కాంగ్రెస్‌కు బొంద పెట్టినట్లవుతున్నదని అంతా చెప్పుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# కొండాపూర్ మండలం భూసమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలి

- ఒక నెలలో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.
- ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి
- భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.
- టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**కొండాపూర్,మే 05 (ప్రజాక్షేత్రం):**

భూ భారతి రెవెన్యూ సదస్సును జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు, టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిలు ప్రారంభించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామల్లో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తో పాల్గొన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి జనవరి 4 తారీఖున ప్రకటించబడి ఏప్రిల్ 14న అమల్లోకి వచ్చింది అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా లో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎన్నిక చేయడం జరిగింది. అందులో భాగంగా మన సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా నిర్ణయించడం జరిగిందన్నారు .జిల్లాలో భూ సమస్యలేని మండలం గా కొండాపూర్ ను తీర్చిదిద్దాలని అధికారులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులపై అధికారులను టీం గా తయారు చేసామని తెలిపారు. రెవెన్యూ సదస్సులు అనంతరం ఒక నెల సమయంలోపల భూ సమస్యలన్నీ భూభారత చట్టంతో పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యల కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు, సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఏలాంటి భూ సమస్యలైనా సత్వరమే పరిష్కరించాలన్నారు. రైతులు భూభారతి చట్టంలోని నియమాలన్నిటిని అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లు పరిశీలించారు.రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు.అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా



సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కొండాపూర్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు.

**టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ**

గత ప్రభుత్వాలు భూ సమస్యలను నిర్లక్ష్యం చేశాయని, రైతులను కార్యాలయాల చుట్టూ కోర్టుల చుట్టూ తింపుతూ ఉండేవన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి భూ సమస్యల్ని పరిష్కరిస్తారన్నారు. దరఖాస్తులు తీసుకోవడంతో పాటు ప్రతి దరఖాస్తుకు రసీదు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా అన్ని భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇచ్చిన దరఖాస్తుల్లో ఏలాంటి తప్పుడు లేకుండా చేసి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో సంగారెడ్డి ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ ఎంపిటిసి నరసింహారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, ఆర్ ఐ రాజు,రైతులు రైతు సంఘం నాయకులు,ప్రజలు ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పి సబితా ఇంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్,మే 05 (ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నాడు ఎస్ వై ఆర్ ఫంక్షన్ హాల్ లో బీజేఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్ ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డి కి జన్మదినాన్ని పురస్కరించుకొని శాలువాతో సత్కరించి పుష్పగిత్యాన్ని అందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... నా జన్మదినానికి విచ్చేసిన బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు ప్రజలలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.60 ఏళ్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను సహకారం చేసి,సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే ఆదర్శ పాలన అందించిన మార్గదర్శి పరిపాలన దక్షుడు భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని పేర్కొన్నారు.ప్రజల సమస్యలపై పోరాడడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలి,బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి జె యం సి నాయకులు,కార్యకర్తలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబంకు 100 కిలోల బియ్యాన్ని అందించిన మాజీ ఎంపీపీ గుత్తా


**నారాయణపురం,మే 05 (ప్రజాక్షేత్రం):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కొత్తపేట కాలనీ లో నివాసం ఉంటున్న దుర్గం దశరథ కుమార్తె కల్పన అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి దశరథ కుటుంబానికి బాసటగా నిలుస్తూ మృతురాలు కల్పన యొక్క దశదిన కర్మ కార్యక్రమానికి 100 వంద కేజీల బియ్యాన్ని బహుకరించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,దుర్గం వెంకటేశం,అబ్బన గోని వంశీ యాదవ్,దుర్గం దేవయ్య,లింగస్వామి,పూల మౌని బిక్షం,పూలు నాయక్,దుర్గం జంగయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ బెనిఫిట్ కోసం జీసిసి విశ్రాంత అధికారి 15 ఏళ్లుగా పోరాటం...

**స్పందనలో కలెక్టర్ కు వినతి**

**విశాఖపట్నం,మే5(ప్రజాక్షేత్రం):** గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్(జిసిసి)లో అధికారిగా పనిచేసిన తాను 15 సంవత్సరాల క్రిందట రిటైర్ అయినప్పటికీ నేటికీ జిసిసి యాజమాన్యం తనకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదని జిసిసి రిటైర్డు అధికారి శేఖర మంత్రి ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు తనకు జరిగిన అన్యాయాన్ని ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన బీచ్ రోడ్డు జీసీసీ కార్యాలయం సమీపంలో మీడియాతో మాట్లాడారు. తాను గతంలో జిసిసిలో ఫైనాన్స్ జనరల్ మేనేజర్ గా పని చేసినప్పుడు ఆదాయ పన్ను శాఖ నుంచి ఆదాయ పన్ను కోసం పలుసార్లు నోటీసులు వచ్చాయన్నారు. తాము కొన్న అటవి ఉత్పత్తులను అమ్మే వ్యాపారుల వద్ద ట్యాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్(టీసిఎస్) వసూలు చెయ్యలేదని, అందువల్ల అప్పుడు తమకు కోటి 35 లక్షల రూపాయలు ఐటీ డిపార్ట్‌మెంట్ ఫైన్ వేశారన్నారు. అప్పుడు జిసిసి ఫైనాన్స్ జిఎంగా ఉన్న తాను తమ ట్యాక్స్ కమిషనర్ సలహా మేరకు అన్ని మినహాయింపులు పోను మిగిలిన రూ.39 లక్షల రూపాయలను ఐటీ డిపార్ట్మెంట్ కి కట్టామన్నారని తెలిపారు. అయితే దీన్ని అప్పటి జిసిసి పరిపాలనా బోర్డుకు నివేదించిన వారు తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా తనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను 15 ఏళ్లుగా ఆపేసారని,సమస్యను పరిష్కరించి తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరినట్టు ఆయన తెలిపారు.



# జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఉద్యమకారులు సంగిశెట్టి క్రిస్టఫర్

**వలిగొండ,మే 05(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ, భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో బోనగిరి జిల్లా కలెక్టర్ కు,ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్,అంతటి రవి, కొండాపురం శ్రీను,మంటి లింగయ్య,సంగిశెట్టిజనార్ధన్ ,గడ్డమీద పరుశరాములు, చేర్యాల సుగుణమ్మ, యాదగిరి,స్వామి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్,మే 05(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఎస్ వై ఆర్ గార్డెన్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదినాన్ని పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు బి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సబితా ఇంద్రారెడ్డి కి శాలువాతో సత్కరించి పూల గుచ్చాన్ని అందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని విచ్చేసిన ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. మీ గ్రామాలలో ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ప్రజల మధ్య నిలిచి గత పదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాల కోసం ప్రజలకు వివరించాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వట్టినాగులపల్లి బి విష్ణువర్ధన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపరాజు పల్లి లో ఇండ్లు లేక ఇబ్బందులు



**వలిగొండ,మే 5(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి లో దాదాపు 30 సంవత్సరాలు నుండి ఇండ్లు లేక అవస్థలు పడుతున్నారు అని వలిగొండ మాల మహానాడు నాయకులు సంగిశెట్టి దేవదాసు అన్నారు. అనేక పెంకటిళ్లు,రేకుల ఇండ్లు, వర్షానికి తడిసిఆరి గోసపడుతున్నారు.గ్రామాన్ని పట్టించుకునే నాయకుడే లేడు. తక్షణమే అధికారులు స్పందించి గ్రామంలో గడపగడప తిరిగి చూడాలి అన్నారు.చూస్తే గాని గ్రామ పరిస్థితి ఏందో అర్థం అయితది.నిరుపేదలైన అర్హులను అనుగదొక్కి కాంగ్రెసోళ్ళకి ఇండ్లను మంజూరు చేయిస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో దాదాపు 6 సార్లు చేసి చేసి చివరికి తమ సొంత పార్టీ వారికే లబ్ధిదారులుగా నిర్ణయించింది. ఇందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సభ్యులుగా ఉన్న ఇందిరమ్మ కమిటీలు సంపూర్ణంగా సహకరించాయి.అయితే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుపేదలు మాత్రం సొంత ఇంటి కల చెదిరిపోవడం గుండె పగిలి రోదిస్తున్నారు అని అన్నారు. నమ్మించి గొంతుకు కోస్తున్నారు అర్హులైన వారికి ఇల్లు ఇచ్చే విధంగా చొరువ తీసుకొని నిరుపేదలకు భూమిలేని వారికి ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలి అని దేవదాసు అన్నారు.గ్రామంలో పెంకుటిల్లు రేకుల ఇండ్లు వర్షాలకు పనికిరాకుండా పోయినవి ప్రభుత్వం తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుంది అని చెప్పారు ప్రభుత్వాన్ని నిలబెట్టినము, ఇప్పుడు ఏ ఒక్కరికి న్యాయం లేదు ప్రభుత్వం ఆలోచించి అడిగేయాలన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట,మే 05(ప్రజాక్షేత్రం):**

నర్సంపేట పట్టణం నందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన రెండు కోట్ల నలభై లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాది ముభరక్ చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,నర్సంపేట పరిధికి చెందిన మండలాల ఎమ్మార్వోలు,అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభం కి,జాతర ఆహ్వాన పత్రిక అందజేత

**వలిగొండ,మే 05(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని ఈ నెల 11, 12, తేదీలలో అరూరు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించుచున్న శ్రీ చెన్నకేశవ స్వామి జాతరకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆహ్వానిస్తూ సోమవారం రోజున అరూరు గ్రామ నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి నరసింహారెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్,మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, ఓబిసి సెల్ అధ్యక్షులు చిలుకమ్మరి కనకాచారి, ముదిరాజ్ సంఘం కార్యదర్శి పిట్టల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ తెలుగు మహా సంబరాలు
# గోడ పత్రిక ఆవిష్కరణ


- తెలుగు బాష గొప్పతనం ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలి
- నగర మేయర్ పీలా శ్రీనివాస్ రావు

**విశాఖపట్నం,మే 05(ప్రజాక్షేత్రం):** శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమాండ ప్రతాప్ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రామావతిల ఆధ్వర్యంలో ఈ నెల 10,11 తేదీల్లో ఏలూరు లో జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సంబరాలకి సంబందించిన పోస్టర్ ను జీవియంసి మేయర్ పీలా శ్రీనివాస్ రావు సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాషని కాపాడుకొనే ఇటువంటి సభా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. తెలుగు బాష గొప్ప తనం ఇటువంటి సంబరాలు ద్వారా ప్రపంచంలో అన్ని దేశాలు కు చాటి చెప్పాలన్నారు..చైర్మన్ డా.కత్తిమాండ ప్రతాప్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.గౌరవ అతిధి సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఒక కళా సంస్థ ఇంత పెద్ద ఎత్తున తెలుగు సంబరాలు ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం అన్నారు.అన్ని దేశాల్లో కూడా తెలుగు వారు ఎంతో అత్యున్నతమైన స్థానాల్లో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాల్లో అందరు భాగస్వామ్యం కావాలన్నారు..కళావేదిక గౌరవ అధ్యక్షులు సత్తివాడ శ్రీకాంత్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి కవులు రచయితలు ఆ సభకి తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో కళావేదిక కార్యదర్శి సత్యాడ నర్సింగ రావు,కళావేదిక సభ్యులు రత్నం రామ్ గోపాల్,పి ఆర్. ఓ ఇమంది నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా టీడీపీ కార్యకర్తకు రూ.5 లక్షల బీమా సాయం

- ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం
- "కార్యకర్తలే మా శక్తి – వారి కోసం ఉన్నది తెలుగుదేశం పార్టీ"
- లోకేష్ నాయకత్వం యువతకు దిక్సూచి

**గాజువాక,మే 05(ప్రజాక్షేత్రం ):** ప్రమాదవశాత్తు మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బొబ్బడి కనకారావు కుటుంబానికి పార్టీ అండగా నిలిచింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్వహస్తాల ద్వారా,నామినీగా ఉన్న ఆయన భార్య బొబ్బడి లక్ష్మీ కి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తూ మానవీయంగా సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ "కార్యకర్తలే మా బలం.వారి కోసం ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా నిలబడుతుంది" అని స్పష్టం చేశారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువనాయకత్వంలో కోటికి పైగా సభ్యత్వాలు నమోదు చేయడం ఆయన నిర్వహణ సామర్థ్యానికి నిదర్శనం. అయితే ఆ సంఖ్యల కంటే గొప్పది — ప్రతి కార్యకర్త భద్రతపై ఆయన చూపే నిబద్ధత. ఆ దృక్కోణం నుంచే రూపొందినది తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమ బీమా పథకం.ఈ బీమా సహాయం ద్వారా పార్టీ తమ కుటుంబ సభ్యుల పట్ల ఉన్న బాధ్యతను కార్యరూపంలో చూపుతోంది. సంఘటనలు జరిగిన వెంటనే స్పందించి,తక్షణమే చర్యలు తీసుకోవడం - తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత. మాటలకన్నా ముందే చేతల్లో చూపే పార్టీకే ప్రజల మద్దతు నిలుస్తుందనే విశ్వాసాన్ని ఈ సంఘటన మరొక్కసారి నిదర్శనం చేస్తోంది.



## సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతన బూత్ కమిటీల ఎన్నిక

**నారాయణపురం,మే 05(ప్రజాక్షేత్రం):**

సంస్థాన్ నారాయణపూర్ బీజేపీ మండల కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ ఆధ్వర్యంలో నూతన బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 102 వ బూత్ అధ్యక్షులుగా అచ్చిని రవికుమార్,103వ బూత్ అధ్యక్షులుగా పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్,107వ బూత్ అధ్యక్షులుగా అంతటి శ్రీనివాస్ గౌడ్,104వ బూత్ అధ్యక్షులుగా పాలకూర్ల లింగస్వామి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మా బూత్ లలో భారతీయ జనతాపి పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు వంగరి రఘు,మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,గొల్లూరు యాదగిరి సాగర్, వీరమళ్ళ జంగయ్య గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,ఏలే నర్సింహా,సికిలంమెట్ల వెంకటేష్,చిలివేరు సాయిబాబా,అచ్చిని ప్రవీణ్,జెటబోయిన గంగరాజు,సంగిశెట్టి నరేష్,సింగం భాస్కర్,ఇటుకల అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## జయముఖి ఇంజినీరింగ్ యాజమాన్యంపై
# చర్యలు తీసుకోవాలి...

- 150 తాటిచెట్ల ధ్వంసం.. ఇంజనీరింగ్ కళాశాలపై ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు.
- ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు..
- మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్.
- చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు..
- మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్
- చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు ఆందోళన..

**నర్సంపేట మే 05(ప్రజాక్షేత్రం):**

వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామం శివారు జయముఖి ఇంజినీరింగ్ కాలేజ్ ఆవరణంలో వున్న తాటివనాన్ని అక్రమంగా కాల్చి ధ్వంసం చేసిన జయముఖి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ముగ్దుపురం గౌడ పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ జయముఖీ కళాశాల ఆవరణలో ఉన్న వందలాది తాటివనంలోని తాటిచెట్లను ఎన్నో సంవత్సరాలుగా కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టంవచ్చినట్లు దౌర్జన్యంగా సుమారు 150పైగా పెద్ద పెద్ద తాటిచెట్లను, బొత్తలను జెసిబిలు కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలమైన మాకు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొన్నది అవేదన వ్యక్తం చేశారు. తాటిచెట్లను అక్రమంగా ధ్వంసం చేశారని కళాశాల యాజమాన్యాన్ని అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని గౌడ సంఘం సభ్యులు ఆరోపించారు. కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయి జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.



**ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు..**

గీత వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గౌడ కులస్తుల సంబంధించిన తాటివనాన్ని అక్రమంగా నరికి వేయడం పట్ల వారు జీవనోపాధిని కోల్పోతున్నారని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని పలు మండలాలలో కొందరు అక్రమ దారులు రియల్ ఎస్టేట్ పేరుతో, నిర్మాణాల పేరుతో తాటి వనాలను విచక్షణరహితంగా నరికివేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గౌడ కులస్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కోరారు.

**చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు..**

నర్సంపేట మండలంలోని ముగ్ధుపురం గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న సుమారు 150 తాటిచెట్లను అక్రమంగా నరికి, కాల్చివేసి ధ్వంసం చేసిన ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలోని గౌడ సంఘం సొసైటీల ఆధ్వర్యంలో ఉన్న తాటి వనాలలో కొందరు వ్యక్తులు అక్రమంగా తాటిచెట్లను నరికి వేస్తున్నారని తెలిపారు. జయముకి కళాశాలలో తాటివనాన్ని ధ్వంసం చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే నర్సంపేట పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అదిలాబాద్ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు కళాశాల యాజమాన్యం నుండి నష్టపాడియాల వసూలు చేసి అందజేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.



## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

- జనగణన,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం
- జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని,కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం.
- బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

**నర్సంపేట,మే05(ప్రజాక్షేత్రం):** ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి వరంగల్ రోడ్ సర్కిల్ లో గల అమరవీరుల స్థూపం వద్ద నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ....... మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన కులగణన సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని,చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు.ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం,వనరుల పంపిణీ, విద్యా,ఉద్యోగం ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు.కులాల వాస్తవ జనాభా,ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని,ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని,జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు. మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత,ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు,ఠాకూర్ విజయ్ సింగ్,కార్యదర్శులు చేను నరేష్,సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య,ఠాకూర్ శివాంజన్ సింగ్,నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్,తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్,శ్రీనివాస్,కార్యదర్శి చిలువేరు అన్వేష్, నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## వర్గ సామాజిక జమిలి పోరాటాలే సమస్యలకు పరిష్కారం.


- ఓంకార్ అనుసరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరం
- శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంసిపిఐ యు నేతలు

**వరంగల్ జిల్లా,మే 05 (ప్రజాక్షేత్రం ):** దేశంలో పెరిగిపోతున్న అసమానతలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే పరిష్కారం చూపుతాయని ఈ క్రమంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆచరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరమని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. సోమవారం రోజు వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో ఎంసిపిఐ యు వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ప్రచార వాల్ పోస్టర్లను పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక అంతరాలు పెరిగిపోయి నూటికి 70 శాతం మంది ఎంత శ్రమపడిన కనీస అవసరాలు తీరలేని స్థితికి నెట్టి వేయబడుతున్నారని పాలకుల దోపిడీ విధానాలు కార్పొరేట్ పెట్టుబడుదారి శక్తుల దోచుకునే పద్ధతులు రోజు రోజుకీ విస్తృతం అవుతున్నాయని మరోవైపు కులం మతం ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి వైశాల్యాలను సృష్టిస్తున్నారని మభ్యపెట్టే హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అందరికీ సమానంగా దక్కాల్సిన సంపద కొద్దిమందికే చెందుతున్నదని ఇలాంటి పరిస్థితుల లో ఆదర్శవంతమైన రాజకీయాలు శ్రమజీవుల కోసం పాటుపడే నేతలు మార్క్సిజం లెనినిజం పునాదుల మీద మరింత శక్తిని కూడగట్టుకుని పనిచేయాలని అందుకు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆశయాలను ఆచరణను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా మే 12న మచ్చాపూర్ స్తూపం వద్ద ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు కవులు కళాకారులు హాజరవుతారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి,కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు నర్ర ప్రతాప్,రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబూరావు,నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నాయకులు ఐతం నాగేష్,ఎగ్గని మల్లికార్జున్, రాజు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

- 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.
- బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.

**నర్సంపేట,మే05(ప్రజాక్షేత్రం):** దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారందరికీ లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.సోమవారం రోజు ఐస్ క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారీగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని వారందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటులో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ



ఈనెల 20న దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేయబోతున్నారని ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చెరుపల్లి కొమరయ్య,కార్యదర్శిగా ఎండి అజీమ్,ఉపాధ్యక్షులుగా సలేంద్ర చేరాలు,కోశాధికారిగా గుండు స్వామి,కమిటీ సభ్యులుగా అన్నే బోయిన రాజు,జి సారయ్య, రాజు, మహేందర్,నరసయ్య,శ్రీను బద్రు,పాషా పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జిఎంఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు


**ఎండి.అంజాద్ అలీ టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**మధునపూర్ మే 05(ప్రజాక్షేత్రం):** మదనపురం గ్రామంలో, ఆదివారం రోజు, జనహృదయనేత, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జనహృదయనేత, ప్రియతమ నాయకుడు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, రామన్ పాడు గ్రామ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అంజాద్ అలీ మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నట్లు జియంర్ పేదల ఆపద్బాంధవుడుగా నియోజకవర్గ పరిధిలో ప్రతి కుటుంబానికి పెద్దన్నయ్యగా అండగా నిలుస్తున్నాడు అని అన్నారు. ఆయన సేవా స్వభావాన్ని గమనించిన దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ఈ నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు. ఎన్నికల సమయంలోనే ప్రజలకు సాయం చేసి ఓట్లను వేయించుకునే నాయకులను చూసే ఈ రోజుల్లో, దేవర్కద్ర ఏ ఆపద వచ్చినా నేనున్నానని జిఎంఆర్ అండగా నిలుస్తూ వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామంలోని ఏ ఆపద వచ్చిన, పేదలను ఆర్థికంగా ఆదుకుంటూ పెద్దన్నయ్యగా అండగా నిలుస్తున్నందుకు, అలాంటి మంచి మనసు ఉన్న వ్యక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం నిజంగా నా అదృష్టమని ఎండి. అంజాద్ అలీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో... కాంగ్రెస్ నాయకులు, ఎండి. అంజాద్ అలీ టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి, నారాయణరెడ్డి (మాజీ సర్పంచ), ఖదీర్ (గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), ఈట రంగన్న, కరీం, దేవిరెడ్డి, తెలుగు సవరన్న, కుమ్మరి వెంకటన్న, సత్యం గౌడ్, నరసన్న, కిషోర్ రెడ్డి, కృష్ణారెడ్డి, నందు నాయక్, తెలుగు ఆంజనేయులు, వాకిటి వెంకటేష్, కుమ్మరి అంజి, హుస్సేన్, చింతల్, ఒస్రం నాయక్, సీతయ్య నాయక్, శివ శంకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మణిగిల్ల గ్రామ టాప్ ర్యాంకర్లును సన్మానం

**సన్మానించిన, పి.శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**

**పెద్దమందడి 04(ప్రజాక్షేత్రం):** పెద్దమందడి మండలం, మణిగిల్ల గ్రామానికి చెందిన, ప్రభుత్వ కళాశాల, మరియు గ్రామ ఉన్నత పాఠశాల మణిగిల్ల గ్రామ టాప్ ర్యాంకర్లు ఇంటర్ పరీక్ష ఫలితాలలో, హేమలత D/o విజయ్ కుమార్ 957/1000, అక్షయ D/o రాములు, 953/1000, మొన్న జరిగిన 10th క్లాస్ ఫలితాల లో 492/600 మార్కులు సాధించినా లోకేష్ S/o బీసన్నా ముగురు విద్యార్థుల ను విజయం సాధించిందిన సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్ విద్యార్థుల ఇంటికి వెళ్లి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలుసా శంకర్ గౌడ్ మట్లాడుతు..విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత మైన చదువులు చదువుకొని మంచి ర్యాంకు తెచ్చుకుని కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక సభ్యులు బైరోజు చంద్రశేఖర్, శ్యాంసుందర్, రాములు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

- **కొనసాగుతున్న డాక్టర్ కందుల సేవా కార్యక్రమాలు**
- **నవ వధువుకు బంగారు తాళిబొట్టు,పట్టు వస్త్రాలు అందజేత**

**విశాఖపట్నం,మే 05(ప్రజాక్షేత్రం):** ఆ పేరు వినగానే ఆయనను ప్రత్యక్షంగా చూసిన వారికి నీతి ,నిజాయితీ,క్రమశిక్షణ, సేవాగుణం,దయాగుణం, ప్రేమ,సహనం,మనుషుల్ని మనుషులుగా ప్రేమించడం లాంటి సుగుణాలు గుర్తుకొస్తాయి. ఆయనే విశాఖ దక్షిణ నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు. ఏనాడు స్వలాభం కోసం ఆశించకుండా పేద ప్రజలకు నిస్వార్థ సేవలు చేయడంలో ఆయన ఎప్పుడూ ముందు ఉంటారు. సేవే ఊపిరిగా తన ప్రయాణం కొనసాగిస్తున్న ఆయన ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. ఈ క్రమంలోనే ఆయన 32 వ వార్డు భీమ్ నగర్ ప్రాంతానికి చెందిన నవ వధువు భవానికి బంగారు తాళి బొట్టు, పట్టు వస్త్రాలు,పసుపు కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పూర్తి సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే సహకారం ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. మరి కొన్ని పనుల దశలో ఉన్నాయని వెల్లడించారు. రాజకీయాలకతీతంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ప్రజలందరికీ సేవ చేయాలని సంకల్పంతో తాను ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎక్కడ సమస్య ఉంటే ఆ సమస్యను పరిష్కరించేందుకు తాను అక్కడ ఉంటానని చెప్పారు. ప్రజలకు సేవ చేసేందుకే తాను ప్రజా జీవితంలోకి వచ్చానని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తన సేవలు కొనసాగుతాయని వెల్లడించారు. తాను చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ,విజత, సీతారామయ్య,కె.కుమారి, పినిపిల్లి రాజు,కాంతారావు, రాజు,పద్మ,సింహాచలం, శ్రావణి,రాంబాబు,జానకీ, శ్రీదేవి,కుమారి,కందుల కేదార్నాథ్,కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ తో బిసి సంఘాల భేటీ

**బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్ కు ధన్యవాదాలు**

**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):** బిసి సంఘాల నేతలు సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిశారు. అసెంబ్లీ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి సంఘాల ప్రతినిధుల బృందం గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరిగిన కులగనణ, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లపై ఏకగ్రీవంగా చేసిన బిసి బిల్లు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించడం తదితర అంశాలపై గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర క్యాబినెట్ గవర్నర్ ద్వారా బిసి ప్రతినిధుల బృందం ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గవర్నర్‌ని కలిసిన ప్రతినిది బృందంలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తదితరులు ఉన్నారు. ఇబిసి సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరింది. రాష్ట్రంలో అగ్రకులాల్లో 90 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్రంలో జీవిస్తున్నారని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి తెలిపారు. రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రహ్మణులు, క్షత్రీయులు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ, ఒంటరి, తెలగ తదితర కులాలకు చెందిన వారు కూడు, గుడ్డ, గూడు లేకుండా ఎంతో మంది జీవిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలన్నారు.





## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్.

**ఏలూరు జిల్లా,మే 5 (ప్రజాక్షేత్రం):** పోలవరం నియోకవర్గంలో పోలవరం ప్రాజెక్టు నీ ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ తో కలిసి చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్(బాబీ) మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సందర్శించారు.

## చింతలపూడికొత్త బస్టాండ్ లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ఏలూరు జిల్లా,మే 05 (ప్రజాక్షేత్రం ):** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ ఆధ్వర్యంలో చింతలపూడి కొత్త బస్ స్టాండ్ లో సోమవారం చలివేంద్రం ప్రారంభించబడింది.స్థానిక ఆయిల్ మిల్,రైస్ మిల్ యజమానులు మాడా సత్యనారాయణ,మాడా శ్రీనివాస రావు ఆర్థిక సహాయం తో ఈ చలివేంద్రం నడప బడుతుంది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. సత్యనారాయణ.జె. విశ్వేశ్వర రావు,ఎ. రాజారావు,కె.నాగ చిన్నారావు,ఎస్.కిరణ్,ఎం. సామ్యూల్,ఎన్ రాజా, బివిఎస్ఎన్ రాజు,పి.గాంధీ, ఎం .సత్యేంద్ర కుమార్,టి. అప్పారావు,ఆర్టీసీ కంట్రోలర్ ఆర్ ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## దాహం.. దాహం.. ఐదు రోజులుగా నీటి కటకట

**కొత్తగూడెం మే 05(ప్రజాక్షేత్రం):**

కొత్తగూడెం మున్సిపాలిటీలో నీటి ఎద్దడితో ప్రజలు సతమతమవుతున్నారు. గత ఐదు రోజుల నుంచి కిన్నెరసాని నీరు రాక జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం త్రాగునీరు, ఇంటి అవసరాలకు నీరు కూడా లేకపోవడంతో,వేసవి కాలం కావడంతో వృద్ధులు చిన్నపిల్లలు దాహంతో అల్లాడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు కనీస ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో మున్సిపాలిటీ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా కొనసాగితే ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు సిద్ధమవుతున్నారు. కిన్నెరసాని పైప్ లైన్ మరమ్మతులకు గురై 8 రోజులు అవుతున్నప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకపోవడం పై , పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఉద్యమం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రత్యామ్నాయంగా వార్డులకి వాటర్ ట్యాంకల ని పంపకుండా, ప్రజలకు సరిపడా నీళ్లు పంపకుండా అధికారులు మీనమేషాలు లెక్కేస్తున్నారని మండిపడుతున్నారు. లీకేజీల పేరుతో వారాల తరబడి నీళ్లు పంపకపోవడం ఏంటని, గృహాలకు నీటి సరఫరా నిలుపుదల చేయడమేంటని అధికారులని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశంపై మున్సిపాలిటీ కమిషనర్ని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

## వీడియో కాల్ చూసి ఆపరేషన్.. కవలలు మృతి

**రంగారెడ్డి మే 05(ప్రజాక్షేత్రం):** ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆస్పత్రిలో దారుణం చోటు చేసుకుంది. ఆస్పత్రిలో గర్భవతికి సిజేరియన్ నిర్వహించగా.. కవల శిశువులు మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే కవలలు మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు. వీడియో కాల్ ద్వారా నర్సులతో ఆపరేషన్ చేయించారని వాళ్లు మండిపడుతున్నారు. తమకు న్యాయం చేయాలని ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆస్పత్రిలో దారుణం చోటు చేసుకుంది. ఆస్పత్రిలో గర్భవతికి సిజేరియన్ నిర్వహించగా.. కవల శిశువులు మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే కవలలు మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు. వీడియో కాల్ ద్వారా నర్సులతో ఆపరేషన్ చేయించారని వాళ్లు మండిపడుతున్నారు. తమకు న్యాయం చేయాలని ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## భూపంకం ఎఫెక్ట్.. కూలిన ఇంటి పైకప్పు.. పరుగులు తీసిన యజమాని...

**మేడిపల్లి మే 05(ప్రజాక్షేత్రం):** సోమవారం బీమారం మండల కేంద్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. భూమి స్వల్పంగా కంపించడంతో పల్లి అర్జున్ అనే వ్యక్తి ఇంటి పైకప్పు కుప్పకూలింది. భూమి కదులుతున్నట్లు గుర్తించిన వెంటనే ఇంట్లో ఉన్నవారు భయంతో బయటకు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. భూకంపం ప్రభావం తగ్గిన వెంటనే, మేడిపల్లి, బీమారం మండలాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది. అప్పటికే కళ్లాల్లో ఆరబోసిన వరిధాన్యం తడిసిపోకుండా రైతులు నానా తంటాలు పడ్డారు. ఇదిలా ఉండగా, మొన్నటి గాలికి రాలిపోయిన మామిడి కాయలతో నష్టపోయిన రైతులు, ఈ తాజా విపత్తుతో మరింత ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.



## విషాదం.. పెంపుడు కుక్క దాడిలో యజమాని మృతి

**హైదరాబాద్ మే 05(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపిన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అత్యంత ప్రేమగా పెంచుకుంటున్న పెంపుడు కుక్క దాడిలోనే యజమాని ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని భావిస్తున్న సంఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టిస్తోంది. వివరాల్లోకి వెళితే, మధురానగర్‌లో నివసించే పవన్ కుమార్ (ఒక ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అతడి స్నేహితుడు సందీప్, పవన్‌ను కలిసేందుకు అతడి ఇంటికి వెళ్లాడు. తలుపులు మూసి ఉండటంతో ఎంత పిలిచినా, తట్టినా లోపలి నుంచి స్పందన రాలేదు. దీంతో అనుమానం వచ్చిన సందీప్, బలవంతంగా తలుపులు తెరిచి లోపలికి ప్రవేశించాడు. అక్కడ రక్తపు మడుగులో పడి ఉన్న పవన్ కుమార్‌ను చూసి షాక్‌కు గురయ్యాడు. గదిలోనే ఉన్న పెంపుడు కుక్క నోటికి రక్తం అంటుకుని ఉండటాన్ని సందీప్ గమనించాడు. పవన్ కుమార్ శరీరంపై గాయాలు ఉండటం, కుక్క నోటికి రక్తం ఉండటంతో.. ఆ కుక్కే పవన్‌పై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి చంపి ఉంటుందని సందీప్ అనుమానం వ్యక్తం చేశాడు. కొన్ని శరీర భాగాలను కుక్క తినివేసినట్లు తెలుస్తోంది. వెంటనే సందీప్ మధురానగర్ పోలీసులకు ఈ విషయంపై ఫిర్యాదు చేశాడు. సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రాథమిక ఆధారాలు, సందీప్ కథనం ఆధారంగా పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. పవన్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పవన్ చనిపోయే సమయంలో ఇంట్లో ఆ పెంపుడు కుక్క తప్ప మరెవరూ లేరని స్నేహితుడు సందీప్ పోలీసులకు తెలిపినట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే పవన్ మృతికి గల కచ్చితమైన కారణాలు తెలుస్తాయని పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.




## ఆర్ ఆర్ వెజ్ మెస్ హోటల్ ప్రారంభించిన వెంకట్ రెడ్డి

**శంకర్ పల్లి మే 05(ప్రజాక్షేత్రం):** వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా హోటల్ నిర్వహిస్తే వ్యాపారంలో రాణించవచ్చని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మనగారి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్ ఆర్ హోటల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాని విజయ్, బిఆర్ఎస్ నాయకులు విజయ్, శివ, గణేష్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.







# మహిళా చట్టాలపై అవగాహన

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్:**

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పోలీసులు సూచించారు. సిద్దిపేట త్రి టౌన్ పోలీసులు మహిళలు ఉండే ప్రదేశానికి వెళ్లి చట్టాలపై అవగాహన కల్పిస్తూ సిద్దిపేట షీటీమ్ బృందం రక్షణ గా నిలుస్తుంది. ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియజేయాలని కోరారు. మహిళల రక్షణకు పోలీసులు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దని కోరారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్సాన్ పల్లి గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ఇవిటీజింగ్/పోక్సో/షీటీమ్స్/యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం. మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు, ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.





# దళిత యువకుడిపై దాడి హేయమైన చర్య



- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- మతోన్మాదుల చేతిలో గాయపడ్డ దళిత యువకుడిని పరామర్శ
- నిందితులను కఠినంగా శిక్షించాలని చేర్యాలలో సీపీఐ రాస్తారోకో

**ప్రజాక్షేత్రంచేర్యాల 5 మే** చేర్యాల మండలం వేచరేణి ఎల్లదాస్ నగర్ లో బేడ బుడిగ జంగాల కులానికి చెందిన దళిత యువకుడు ఉబిది అజయ్ పై బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కు చెందిన మతోన్మాద గుండాలు చేసిన దాడి సంఘటనను సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తీవ్రంగా ఖండించారు. సోమవారం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దళిత యువకుడిని, అతని తల్లిని సిపిఐ బృందం పరామర్శించి అతనికి, వాళ్ల తల్లికి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం అజయ్ పై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో అంగడి బజారు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత యువకుడిపై జరిగిన దాడి హేయమైన చర్య అని ఈ దాడికి కారణమైన వీహెచ్ పి,ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, బిజెపి నాయకులను అరెస్టు చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యా యత్నం, పౌర హక్కుల భంగం పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని మరలా భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కఠిన శిక్షలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటన విషయంలో బిజెపి పెద్దలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ రఘునందన్ రావు లు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం ఉన్నదని ఆరోపించారు. ఎక్కడో ఉత్తర ప్రదేశ్ లో జరిగే ఈ మారణకాండ తెలంగాణలోని సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలంలో జరగడం చాలా దురదృష్టకరమని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో ఇరవై మందికి పైగా ఉంటే తొమ్మిది మందిని మాత్రమే అరెస్టు చేసి మిగతా వారిని ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. వారిని త్వరగా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపించాలని లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నరసింహ చారి, గోమరపు నర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, నీలకంఠం బాపురాజు, నంగి సత్తయ్య, సిరిగిరి రాజు, పల్లా సీతారామయ్య, ముద్దల యాదయ్య, చింతల నర్సింహులు,అందె యాదవ్వ, ఇస్తారి, లచ్చయ్య, రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**కొమ్ము విజయ్ కుమార్**

**కొండపాక, మే 5(ప్రజాక్షేత్రం)**

ఆదివారం కురిసి భారీ వడగండ్ల వానతో తీవ్ర నష్టం ఎదుర్కొన్న రైతులు దిగులుపడవద్దని, వారికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ తెలిపారు.సోమవారం ఆయన మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ, ఉప వ్యవసాయ అధికారి మౌనికలతో కలిసి కొండపాక మండలంలోని జప్తి నాచారం సహా పలు గ్రామాల్లో నష్టపోయిన రైతుల పొలాలు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత. వాస్తవ పరిస్థితులను ఉన్నవిధంగా అధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తాం. తగిన నష్ట పరిహారం అందేలా చూస్తాం" అని తెలిపారు.ఈ పరిశీలనలో INTUC జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్, ఆత్మ కమిటీ సభ్యుడు ఆకారం సరోజ శ్రీనివాస్, కిషన్ ,పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు ఘనంగా సన్మానం..

**ప్రజాక్షేత్రం చేర్యాల 5 మే** చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఇటీవల కాలంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల వ్యవసాయ అధికారి భోగేశ్వరరావు, కడవేరుగు వ్యవసాయ విస్తరణ అధికారి రేఖకు పూల మొక్కను ఇచ్చి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఐ డివిజనల్ నాయకులు జంగిలి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విరిగి పడిన చెట్లు.. ట్రాఫిక్ జాం

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్:** ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు సిద్దిపేట పట్టణం కుకునూరుపల్లి పరిధిలోని కురిసిన వర్షాలనికి చెట్లు కూలిపోయి కొన్ని ప్రదేశాలలో రోడ్డుపై పడగా ట్రాఫిక్ జాం అయింది. విషయం తెలుసుకున్న టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ త్రీటౌన్ ఇన్స్పెక్టర్, తొగుట సీఐ లతీఫ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలాలకు వెళ్లి జెసిబి ట్రాక్టర్ల సహాయంతో చెట్లను కొమ్మలను రోడ్డుపై నుండి తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించడం జరిగింది. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.




# రైతులపై హరీశ్ రావుది కపట ప్రేమ



- ఎమ్మెల్యే గా ఉండి రైతులను పట్టించుకోడా..
- ఫోటోలకు ఫోజులు కాదు రైతులను ఆదుకోవాలి
- తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్:** రైతులపై హరీష్ రావు ది కపట ప్రేమ అని, అకాల వర్షం కురిసి గ్రామాలలో అన్నదాతలు ఆగమైపోతుంటే ఆయన మాత్రం సిద్దిపేట పట్టణంలోని మార్కెట్ యార్డుకు వెళ్లి ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లిపోయారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో అకాల వర్షానికి ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలోనే రైతులను పట్టించుకోలేదని, వాళ్ళ హయాంలో పంట నష్టం జరిగినప్పుడు ఎకరాకు పదివేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి, మోసగించాడని అన్నారు. అప్పట్లో పంట నష్టం జరిగిందని రైతులు బాధపడుతుంటే, వందల మందిని వెంటేసుకొని మిగిలిన పంటను సైతం ఆయనే స్వయంగా నాశనం చేశాడని గుర్తు చేశారు. ఎప్పటికైనా రైతులను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇప్పటికే సిద్దిపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల నుండి పంట నష్టం రిపోర్టును తెప్పించుకొని, పంటల వారీగా జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు, అగ్రికల్చర్, ఇతర అధికారులకు నివేదించినట్లు తెలిపారు. ఇప్పటికైనా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఫోటోలకు ఫోజులు ఇచ్చుడు మానుకొని, రైతులకు ఆదుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ , సీనియర్ నాయకులు పీసీసీ కార్యదర్శి గంప మహేందర్ రావు sc సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనారిటీ నాయకులు కలిముద్దీన్, గోపిక్రిష్ణ, రాజమహమ్మద్, వాహబ్, రషద్, శ్రీకాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ విద్యార్థులకు 'పూజల' సన్మానం

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్ :** ఇంటర్, పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ సన్మానించారు. రాష్ట్ర మైనారిటీ సెల్ మాజీ వైస్ చైర్మన్ వహీద్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సిద్దిపేట పట్టణం లో అబునాయబ్ చిస్తి దర్గా ఫంక్షన్ హల్ లో జరిగిన కార్యక్రమం లో పూజల హరి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంపుతో పాటుగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ముందు వరసలో ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర మైనారిటీ సెల్ మాజీ వైస్ చైర్మన్ వహీద్ ఖాన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ సీ, ఇంటర్మీడియెట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి, ప్రశంస పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఉద్యోగ కల్పనపై దృష్టి సారించి వరుస నోటిఫికేషన్లు జారీ చేయడంతో పాటుగా.. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు స్పష్టం చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించి తల్లిదండ్రులకు విద్య బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు చదువుకున్న పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంను నిర్వహించిన వహీద్ ఖాన్ ని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం విద్యార్థులల్లో నూతన ఉత్సాహ కలుగుతుందని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరించి మంచి పేరు తీసుకొస్తారని, భవిష్యత్తు లో ఉన్నత స్థానాలలో ఉండాలని దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్ రావు, ఇజాజ్ అహ్మద్, బొమ్మల యాదగిరి, కలీమొద్దిన్, మార్క సతీష్,దాస అంజన్న,గోపి కృష్ణ, మార్క సతీష్ గౌడ్, మార్క పద్మ, దాస అంజయ్య, హర్షద్ మున్నా వాహబ్,రషద్,మార్క పద్మ,మేరుగు రాజు,ఉప్పెరెట్ల సంతోష్ప్రతాప్, రాకేష్,నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నికైన కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే:05** రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా, గజ్వేల్ ఏరియా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులను సన్మానించిన టిటిడిసిఏ కోశాధికారి, మెదక్ జిల్లా అధ్యక్షులు తోడుపునూరి రాజు, టీటిడీసీఏ కార్యవర్గ సభ్యులు, మెదక్ జిల్లా పి ఎస్ టి ఎస్ సంగారెడ్డి జిల్లా పిఎస్ టిఎస్, సిద్దిపేట సి డి ఏ జిల్లా పిఎస్ టిఎస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపినారు. కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ వేముల వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ సిఏడిఏ సిద్దిపేట జిల్లా, గజ్వేల్ సిఐడిఏ అధ్యక్షులు పేర్ల దేవదాసు, ఉపాధ్యక్షులు బిక్కుమల్ల సంతోష్, జనరల్ సెక్రెటరీ



యాదగిరి, రాజ గౌడ్, కార్యదర్శులకు సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల బాగు కోసం నిత్యం కృషి చేస్తున్నాం మెడికల్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. నాణ్యమైన మందులు సరసమైన ధరలకు ప్రజలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

# తడిసిన ధాన్యాన్ని కొనాలి

**ఉమ్మడి మెదక్ జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు రాగుల భూపతి**



**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్ :** ఉమ్మడి మెదక్ జిల్లాలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు రాగుల భూపతి కోరారు. సిద్దిపేట పట్టణంలో అయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షానికి తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్శకుల ఇబ్బందులను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు తరలించాలని మూడు జిల్లాల కలెక్టర్లను కోరారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించాలని, తూకంలో మోసాలను అరికట్టాలని కోరారు.

# బాలీవుడ్ స్టార్లు అమ్ముడుపోయారు..



బాలీవుడ్ మీద నటుడు ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ లోని సగం మంది అమ్ముడు పోయారంటూ తీవ్రమైన ఆరోపణలు చేశారు. ప్రకాశ్ రాజ్ తరచూ రాజకీయాలపై స్పందిస్తూనే ఉంటారు. ప్రతి ఘటనపై తన వాయిస్ ను సోషల్ మీడియా వేదికగా వినిపిస్తూ ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. రాజకీయాలపై మాట్లాడారు. 'చాలా మంది సినీ సెలబ్రిటీలు రాజకీయాలపై మాట్లాడరు. ముఖ్యంగా హిందీ పరిశ్రమలోని హీరోలు, హీరోయిన్లు, డైరెక్టర్లు, నటులు రాజకీయాలపై సైలెంట్ గా ఉంటారు. ఎందుకంటే బాలీవుడ్ లోని సగం మంది ఈ ప్రభుత్వానికి అమ్ముడు పోయారు. అందుకే సైలెంట్ గా ఉంటారు.

అందుకే దేశంలో జరుగుతున్న అనేక అవినీతి ఘటనలపై వాళ్లు వాయిస్ రైజ్ చేయరు. ప్రభుత్వం ఏదైనా సరే వ్యతిరేక చర్చలను అణచివేయాలనే చూస్తుంది. హిందీ పరిశ్రమలో చాలా మందికి మాట్లాడే ధైర్యం లేదు. నా మిత్రుడు ఒకరు నాకు ఇదే విషయాన్ని చెప్పారు. ప్రకాశ్ రాజ్ నీకు ధైర్యం ఉంది కాబట్టే నువ్వు మాట్లాడుతావు. కానీ మా పరిస్థితి అలా కాదు అన్నాడు. అలాంటి వారిని నేను అర్థం చేసుకోగలను. కానీ అందరూ సైలెంట్ అవడం క్షమించరానిది. చరిత్ర తప్పు చేసిన వారినైనా క్షమిస్తుందేమో గానీ.. తప్పును ప్రశ్నించని వారిని కాదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వెల్లడవుతున్నాయి.

# హిట్ 3 కలెక్షన్ల సునామీ..




నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' సినిమా, వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు క్రియేట్ చేస్తూ దూసుకెళ్తుంది. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించాడు . మే 1న రిలీజైన ఈ సినిమా అన్ని ప్రాంతాల్లో రికార్డు కలెక్షన్లను రాబడుతోంది. ఈ క్రమంలో హిట్ 3 చిత్రం నాలుగు రోజుల్లోనే మేజర్ మైల్ స్టోన్ దాటేసింది. ప్రపంచవ్యాప్తంగా నాలుగు రోజుల్లో ఈ మూవీ రూ.101 గ్రాస్ వసూళ్లను దక్కించుకుందని తెలుస్తోంది. ఫస్ట్ వీకెండ్ లో ఈ మైల్ షాన్ దాటి హిట్ 3 చిత్రం సత్తా చాటింది.

మొత్తానికి నాని వరుసగా నాలుగో సూపర్ హిట్ కొట్టేశారు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం చిత్రాలు బ్లాక్ బస్టర్ కాగా.. ఇప్పుడు హిట్ 3 కూడా దుమ్మురేపుతోంది. చెప్పాలంటే నానికి ఇది మూడో రూ.100 కోట్ల చిత్రంగా నిలిచింది. ఇదే జోరు కొనసాగితే ఫుల్ రన్ లోగా రూ.200 కోట్ల మైలోన్ కూడా సాధ్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, సోమవారం ట్రెండ్‌న్ను బట్టి కలెక్షన్లు ఎలా సాగుతాయో తేలనుంది. అయినప్పటికి 'హిట్ 3' సినిమా ఇప్పటికే కొన్ని ఏరియాలో లాభాల్లోకి వచ్చేసింది. చాలా చోట్ల బ్రేక్ ఈవెన్ అయింది. నైజాం, ఓవర్సీస్ లో ఈ మూవీ ప్రాఫిట్ జోన్ ల్లోకి అడుగుపెట్టినట్టు తెలుస్తోంది. వేసవిలో మొత్తానికి టాలీవుడ్‌ల్లో ఎట్టకేలకు ఓ సాలిడ్ హిట్ ఇచ్చింది.



# 'ఆదిపురుష్' విషయంలో అందుకే సారీ చెప్పా..

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ రీసెంట్ గా ఓ కామెంట్ చేశాడు. ప్రభాస్ తో తాను కలిసి నటించిన ఆదిపురుష్ సినిమాను తన కొడుకు తైమూర్ కు చూపించి సారీ చెప్పానని అన్నాడు. దానిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కొందరేమో సైఫ్ కు సపోర్ట్ చేస్తే.. మరికొందరు మాత్రం ఆయనపై విమర్శలు గుప్పించారు. తన కొడుకుకు అలా సారీ ఎందుకు చెప్పాల్సి వచ్చిందో వివరించాడు. 'నేను ఆదిపురుష్ లో విలన్ గా చేశాను. అందులో కొంత భయపెట్టేలా కనిపిస్తాను. అందరితో యుద్ధాలు చేస్తాను. ఆ సినిమా నా కొడుకుకు చూపించాను. నువ్వు ఇలాంటి సినిమాలో హీరోగా చేయాలి. విలన్ గా చేయొద్దు అన్నాడు. సరే అని చెప్పాను' అంటూ సైఫ్ చెప్పాడు.

# చిరుకు జోడిగా నయనతార



లేడి సూపర్ స్టార్ నయనతార క్రేజ్ వేరు. కేవలం నయనతార అనే బ్రాండ్ మీద సినిమా చేసి ఆడియెన్స్ ను థియేటర్ కు రప్పించగల సత్తా నయన్ కు ఉంది. సౌత్ ఇండస్ట్రీలో హయ్యెస్ట్ రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్లలో నయనతార ఫస్ట్ ప్లేస్ లో ఉంటుంది. జవాన్ ముందు వరకు ఆమె సుమారు రూ. 4 కోట్ల నుండి 6 కోట్లు డిమాండ్ చేసేది. కానీ జవాన్ సూపర్ హిట్ తో రెమ్యునరేషన్ అమాంతం పెంచేసింది.

రీజనల్ సినిమాకు ఓ రేటు పాన్ ఇండియా చిత్రాలకు మరో రేటు చార్జ్ చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈమె చేస్తున్న పాన్ సినిమా టాక్సిక్, మూకుత్తి అమ్మన్ 2 కోసం ఏకంగా రూ. 12 కోట్లను తీసుకుంటుందట నయన్. ఇక తెలుగు సినిమా వంతు. మెగాస్టార్ చిరంజీవి- అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న మూవీ కోసం నయన్‌ను సంప్రదించారు మేకర్స్. గతంలో చిరు, నయనతార కాంబోలో సైరా నరసింహారెడ్డి, గాడ్ ఫాదర్ లో వీరి పెయిర్ కు మంచి మార్కులే పడ్డాయి. దీంతో ఇప్పుడు చిరు నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం నయన్ ను అప్రోచ్ అయ్యారు మేకర్స్. ఇటీవల నయన్ ను కలిసి కథ వినిపించాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అందుకు నయన్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. త్వరలోనే ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన రానుంది. కాగా చిరు సినిమా కోసం నయనతార భారీ రెమ్యునరేషన్ తీసుకోబోతుందని సమాచారం. వినిపిస్తున్న టాక్ ని బట్టి ఏకంగా రూ. 18 కోట్లు మేర తీసుకుందనే గాసిప్ కూడా టాలీవుడ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతుంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330